

# మనసా నాకు కావాలమ్మా!

కౌపవరపు అవివేలుమంగ

రోహిణీ కార్తె....ఎండలు మండిపోతున్నాయి. అందులో మిట్టమధ్యాన్నం. ఒంటిగంట అయింది.

మధ్యాన్నంపూట పనంతా ముగించుకుని,అప్పుడే గదిలోకివచ్చి మంచంపై 'ఉస్' అంటూ నడుం వాల్చాను. పైన ఫ్యాను తిరుగుతోంది. గదిచుట్టూ వట్టి వేళ్లతడికల చల్లదనం అలముకునివుంది. కానీ,ప్రకృతి సిద్ధమైన,*చండభాను నితీవ్ర జ్వాలలనుంచి తప్పించుకోవటం సాధ్యమా! అందుకే నాకేమిటో తెలియని ఆవేదన, నన్ను వుక్కిరి బిక్కిరిచేయసాగింది. చదువు కుందామని చేత పుచ్చుకున్న పుస్తకంలో, ఒక్క అక్షరంకూడా నా మనస్సుకి ఎక్కటంలేదు. చటుక్కున పుస్తకం మూసేసి, బద్ధకంగా ఆవులిస్తూ, కళ్లు మూసుకుని, మంచంపై ఇటు నుంచి అటు వత్తిగిల్లినిద్రపోవాలని చూశాను. ఇంతలో ప్రక్క భాగంలోంచి, దత్తు ఏడ్పు వినిపించింది. ఎందుకో, గుక్కలు పట్టి ఏడుస్తోంది. ఏమిటో 'కావాలి! కావాలి!' అని ఏడుస్తోంది. బాగా మారాం చేస్తోంది.

ఆ ఏడుపు వినేసరికి నా మనస్సు చలించిపోయింది...కళ్లు చెమ్మగిల్లినాయి.

'హే భగవంతుడా! నీ సృష్టిలో ఎన్ని విచిత్రాలు నాయనా! తల్లిలేక ఏడ్చేపిల్లలు. పిల్లలులేక ఏడ్చే తల్లులు. తల్లిలేని పిల్లల్ని వేదించే సవతి తల్లులు. .కడుపున పుట్టిన బిడ్డలవల్ల సౌఖ్యం పొందలేక, వారిచే బాధలు పడే తల్లిదండ్రులు...తిన్నది అరక్క మద మెక్కి తిరగేవారు...తినటానికి లేక డొక్కలు మాడి ఆకలి చావులకి గురిఅయేవారు... ఇంకా ఎందరో, ఎన్నోరకాల నిర్భాగ్యులు. అందరూ నీకు బిడ్డలేకదా తండ్రీ! అమాయిక ప్రాణుల్ని ఎందుకు హింసిస్తావు...ఏమిటీ లీలా వినోదం! — తప్పు, అపరాధం, మన్నించు తండ్రీ. నీవు ఏదో చేస్తున్నావనుకోవటం ఇంకా చాలా తప్పు— నీదేముంది! ఎవరి ఎవరి కర్మ ఫలితాలను వారి వారికి అనుభవింప చేయిస్తావు. అంతే! ఇందులో...ఈ జగన్నాటక రంగంలో నీవు సూత్రధారివి మాత్రమే...'

అని, అనేక ఆలోచనల్తో నా మనస్సు పరిపరివిధాలుగా పలుదిక్కులకు పరుగులు తీయసాగింది. నా మనస్సులోని ఆలోచనలన్నీ ఒక్కసారిగా రెండేండ్లనాటి వేసవికాలంలో జరిగిన సంఘటనలమీదికి పోయాయి...ఆరోజులన్నీ కళ్లముందు గిర్రున తిరుగ నారంభించాయి.

*  *  *

రెండేండ్ల క్రిందట వేసవికాలంలో, ఇదే రోజుల్లో ఇలాగే ఒకనాడు పనీ పాటా ముగించుకుని, హాల్లోకివచ్చి కూర్చున్నాను. ఇంతలో ఫోన్ మ్రోగింది. ఫోను అందుకున్నాను.

ఆఫీసునుంచి ఆయన ఫోను చేస్తున్నారు. 'సాయంత్రం ఆరు గంటలకి, మా సెక్షన్ లోనే పని చేస్తున్న మూర్తి అనే అతను, మన ఇంటిని చూట్టానికి నికి వస్తాడన్నమాట! అద్దెకిచ్చే పోర్షన్ సంగతి తెలిసిందా '...ఒకవేళ నేను ఇంటికి రావటం ఆలస్యమయినా, అతనికి ఇల్లు చూపించి, మాట్లాడు' అని చెప్పారు. నేను 'సరే' నన్నాను.

సాయంత్రం ఆరుగంటలు అవనూ అయింది. ఆ మూర్తి అనే అతను భార్యా సమేతంగా ఇల్లు చూడ్డానికి రానూవచ్చాడు. వరండా మెట్లమీద నిలబడి 'సుందరేశంగారూ ... సుందరేశంగారూ' అని పిలుస్తున్నాడు.

వంటఇంట్లో చపాతీలు కాలుస్తున్న, నేను ఆ పిలుపువిని, చేతులు కడుక్కొని తువ్వాలుకి తుడుచుకుంటూ, వాకిట్లోకి వచ్చాను. ముందుగా నా కళ్లు ఆతనిప్రక్కన నిలబడిన ఆవిడని ఆకర్షించినాయి. 'చక్కని విగ్రహం ... అందులో గర్భవతి కాబోలు, ఇంకా అందంగావుంది. అందమైన విగ్రహానికి గర్భంతెచ్చిన హుందాలో ఎంతో ముగ్ధ మనోహరంగా వుందామె. సొగసైన కనుదోయి. పిరుదులవరకూ వేల్లాడే జడా ... మనిషి దేహచ్ఛాయకి సరిపోయే చక్కని వైట్‌స్కై కలర్ వాయిల్‌చీరా, దానికి 'టచ్'అయ్యేట్లుగా తెల్లని గ్లాస్కోజాకెట్టు, జడలో ఒకే ఒక తెల్లగులాబీ, ఆ గులాబీ కంటే ఎక్కువ పరిమళాన్ని వెదజల్లే, చిన్న చిరుదరహాసం చిందించే ఆ ప్రశాంతమైన ముఖ వర్చస్సు' ఇదే ఆమెయొక్క ఆకారం, అలంకారాలు. ఎంత చక్కని అలంకరణ! అని అనిపించింది నాకు.

ఇంతలో అతను నన్నుచూసి 'నమస్కారమండీ! సుందరేశంగారు, ఇంట్లో లేరాండీ ..నేను' అని చెప్పబోయే లోపల.

అతన్ని పరికిస్తూన్న నాకు 'చక్కని ఈడూ జోడూ, ఎంత ముచ్చటగా వున్నారో !' అని అనిపించింది. నా కెందువల్లనో కానీ, ఆ అమ్మాయివంకే అలా చూస్తూ వుండాలనిపించింది. ప్రథమ వీక్షణంలోనే నా మనస్సు ఆమెని ఆకర్షించింది. ఆమె అంటే అదో నిధమైన ప్రేమ భావం కల్గింది ఆమెనే అలా చూస్తూ నిలబడ్డ నాకు ఆతని నమస్కారం, చైతన్యం కల్గించింది. వెంటనే తమాయించుకుని, 'ఆ. ఆ. మీ పేరు మూర్తిగారు కదండీ! ఏ. జి. ఆఫీసులోనే మీరూ పనిచేస్తున్నారటగా ! మధ్యాన్నం, మావారు ఫోనుచేసి చెప్పారు, విషయమంతా! రండి, లోపలికి. ఇల్లు చూద్దురుగాని' అని అంటూ లోనికి దారితీశాను.

ఆమె చిన్నగా నవ్వుతూ నన్ను అనుసరించింది. ఆతనుమాత్రం, ఆఫీసరుగారి ఇల్లుకదా అనే భయంవల్లనో ఏమో ! అతి నెమ్మదిగా పిల్లిలాగా నడుస్తూ ఇంటిని నాల్గుమూలలా పరికించ సాగేడు. ఆమె మాత్రం చలాకీగా, వుషారుగా నాతో మాట్లాడింది. వారి కివ్వబోయే పోర్షనో అంతా, బాత్‌రూమ్ లెట్రిన్‌లతో సహా చూపించాను. వారిరువురికీ ఇల్లు నచ్చినట్లే అనిపించింది. అద్దె సంగతి అడిగారు. చెప్పాను. 'ఒక పదిరూపాయలు తగ్గించండి! ఏదో మధ్యతరగతి వాళ్లం!' అంది ఆమె, ఆమె గొంతు సన్నగా, వీణాతంత్రుల ధ్వనిలాగా వుంది.

నేను ఎందుకనో కాదనలేకపోయాను. వారితో చెపుతాననే మాటకూడా అనకుండా 'సరే'నని వప్పుకున్నాను. అడ్వాన్సు ఇస్తామన్నారు. ఏమిటో నాకు వద్దనాలనిపించింది. 'ఫరవాలేదు...అడ్వాన్సు ఇవ్వక్కర్లేదులెండి' అని అన్నాను. అంతా యాంత్రికంగా జరిగిపోయింది...వాళ్లిద్దరూ సంతోషంగా వెళ్లిపోయారు.

రాత్రికి వారికి చెపితే 'పది రూపాయలు తగ్గించి వప్పుకున్నావా...ఊఁ, పోనీలే, పాపం! ఆతనికి వచ్చే జీతమే తక్కువ... అందులో సిటీ లైఫ్. వెనుక ఆస్తిపాస్తులున్న వాళ్లేమీకారుట...' అని నెమ్మదిగా అనటం ప్రారంభించేరు.

నేను అందుకుని 'అతని హిస్టరీ అంతా బాగా తెలుసల్లేవుందే, మీకు!' అన్నాను.

'ఆ. తెలుసు. అతనే, నిన్న నాతో అంతా చెప్పుకున్నాడు. అందుకే నాకు చాలా జాలి వేసింది. చాలా మంచివాడు! చాలా సిన్సియర్‌గా వర్కుచేస్తాడు...భార్యకి కొద్ది రోజుల్లో ప్రసవించేరోజు లొస్తాయట...ఆతను ఇప్పుడుంటున్న ఇల్లు చాలా చిన్నదట. అత్తారి వూరు కుగ్రామమట, అందుకని ఈ వూళ్లోనే పురుడూ పుణ్యం, అవి చేసుకుంటాడట. అందుకని ఇల్లుకోసం వెతికి వెతికి, ఎక్కడా దొరకక నానా అవస్థా పడుతున్నాడట. మరి హైద్రాబాదులో ఇల్లు దొరకటం అంటే మాటలా! పైగా ఎక్కువ అద్దె భరించలేడాయే...తన గోడంతా నిన్న నాతో మాటల సందర్భంలో వెళ్లబోసుకున్నాడు... అప్పుడు నేను, మనం కొత్తగా కట్టించుకున్న ఈ ఇంటి గురించి చెప్పి, అడ్రస్ చెప్పి, వెళ్లి ఇల్లు చూసుకోమన్నాను. అంతే, వెంటనే సాయంకాలం, చూసుకోవటానికి వచ్చేడు' అని ఆ దంపతులగాధని క్లుప్తంగా నాకు విశదీకరించారు మా వారు.

మర్నాడు సాయంత్రం ఒక ఎద్దుబండిలో సామానువేసుకుని తీసుకువచ్చి సామానంతా

ఇంట్లో పెట్టించి వెళ్ళాడు...మరో అర గంటసేపటికి ఒక రిక్షాలో భార్యని తీసుకువి వచ్చాడు. భార్యాభర్త లిద్దరూ రిక్షా దిగారు.

నేను వరండా మెట్లమీద నిలబడి, వాళ్లను చూస్తున్నాను. ఆమె రిక్షా దిగి లోనికి వస్తోంది. మెట్లదగ్గరకి వచ్చింది. మొదటి మెట్టుపైన కాలు పెట్టబోయింది. కాలి కున్న మెట్టెకి చీర కుచ్చెళ్ళ తగులుకుని చిక్కుపడిపోయి, బందాలుపడి ముందుకు పడబోయింది...అక్కడనుంచీ నాలుగోమెట్టు మీద నుంచుని చూస్తున నాకు, 'అయ్యో పాపం! ఒట్టిమనిషికూడాకాదు, పడిపోతుం దేమో' అని అనిపించింది. వెంటనే అమాం తం రెండు అంగల్లో నాల్గుమెట్లు దిగి, ముందుకు పడబోయిన ఆమెని బలంగా పట్టుకుని, నా కౌగిట్లోకి చేర్చుకున్నాను.

ఆమె 'అక్కయ్య...గారూ!' అంటూ నిస్సహాయంగా నా మీద వాలిపోయింది.

నాకు ఆ పిలుపు అమృత సోనలను, నాచెవిలో కురిపించింది. నా కాక్షణంలో ఆమె ముక్కూ మొఖమూ ఎరగని పరాయివ్యక్తి అని అనిపించలేదు. ఎవరో పరమ ఆత్మీయు లని కల్సుకున్నట్లుగా, సంతోషానుభూతిని పొందాను. ఆ అనుభూతి అనిర్వచనీయ మైనది. చెప్పడానికి వీలుపడదు. ఆ సంఘ టన అలా జరిగి, అనుభవించినవారికే తెలు స్తుంది.

అప్పుడు ప్రేమతో 'లేమ్మా! లే, ఇంకా నయం కొంచెంసేపట్లో ముందుకి పడి పోయే దానివి! నిండుమనిషివి కూడా!' అని అన్నాను.

ఆమె మెల్లిగాలేచి నిలబడి 'అయ్యో! అక్కయ్యగారు, మీ మీ ద పడిపోయానా!' అంది ఎంతో నొచ్చుకుంటూ.

'ఏం ఫరవాలేదమ్మా! నీవు నామీదేమి పడలేదు. నేనే పట్టుకున్నాను.' అన్నాను. అందరం కలిసి ఇంట్లోకి దారితీశాము—

ఈ సంఘటన జరిగినది కొద్ది నిమిషాల సేపు మాత్రమే. కానీ మా ఇద్దర్నీ స్నేహ బంధంతో పెనవేసింది. ఆ తర్వాత ఇద్దరం ఎంతో మంచిస్నేహితులం, అతి సన్నిహి తులం అయిపోయినాము. మా స్నేహంఎంత వరకు వచ్చిందంటే, నన్ను ఆమె 'అక్కయ్యా' అనీ నేను ఆమెని 'ఆనందం' అని పిలిచేవరకు వచ్చిందన్న మాట!

# నువ్వూ నాకు...

ఆ భార్యాభర్త లిద్దర్నీచూస్తే నాకెంతో ముచ్చటవేసేది. తగినంత వొర్పూ తెలివీ కల్గిన ఆనందం, పొదుపుగా సంసారాన్ని గడుపుకుంటూ భర్తయందు ఎంతో అను రక్తి కల్గివుండేది. ఆతనూ అంతే. ఆనం దని ఎంతో ప్రేమగా చూసుకునేవాడు. 'చక్కని దాంపత్యం!' అని అనుకునే దాన్ని.

ప్రతీ విషయం నాతో సంప్రదిస్తూ 'అక్కయ్యా, అక్కయ్యా!' అంటూ ఎంతో ఆప్యాయంగా, పల్కరిస్తూ, ప్రేమమూర్తి లాగావున్న ఆనందనిచూసి మురిసిపోయేదాన్ని. ఆనందం ఒకనాడు మాట్లాడుతూ హఠా త్తుగా, ఎంతో నీరసంగా 'అక్కయ్యా! ఇంత మంచిమనసువున్న నిన్ను ఆ భగవం తుడు ఎంత చిన్నచూపు చూస్తున్నాడు! వద్దు మొర్రోఅని ఏడిచేవాళ్లకి, తిండిపెట్ట లేక ఏడ్చేవాళ్లకి అమిత సంతానాన్ని, ఇస్తు న్నాడు...ఇంత సిరికల్గికూడా నట్టింట్లో చిలిపిగంతులు వేసేందుకు, చిన్నారిపాపల్ని లోటుచేశాడు ... పెండ్లయి ఇన్నేళ్లయినా, ఒక్కనలుసు కలుగక పోయెగదా!' అని బాధతో వాపోయింది.

అప్పుడు నేను 'ఊఁ. పోనిస్తూ ... ఆ భగవంతుడుమాత్రం ఏం చేస్తాడు! నాకు విధాత ఈ విధంగా లిఖించాడు. అంతే ఆ ప్రకారం జరుగుతున్నది. ఎవరికర్మ ఫలి తాన్ని వారు అనుభవించ వద్దూ! ఎంత పెట్టి పుట్టామో, అంతే అనుభవించాలి.' అని అన్నాను పైకిమాత్రం,

కానీ నన్ను అనుక్షణం పీడించే బాధే ఇది! చక్కగా బంగారు తల్లులవలే వున్న గర్భిణిస్త్రీలను చూచినపుడల్లా, నా మనస్సు బాధతో మూలిగేది. 'ఈ సమయమే కదా! స్త్రీకి విలువైనది...ఈ స్థానం చేదుకోలేని స్త్రీ జన్మ వ్యర్థమే!' అని బాధపడే దాన్ని. పండులాగావుండి, వెన్నెలవంటి బోసినవ్వు లను వెదజల్లే చిన్నారిపాపలని చూసి. నా హృదయం పుప్పొంగిపోయేది. పోయేది ఏమిటీ ఇప్పటికీ అంతే,' ఆనందంవాళ్ళు మా ఇంట్లోకివచ్చిన కొన్ని రోజులకి, ఒక నాడు వుదయం, నాకు తలనెప్పి వచ్చింది. మాత్ర వేసుకుని కాఫీత్రాగి, వంటఇంట్లో గోడకానుకుని కూర్చుని దొడ్లోకి చూస్తు న్నాను.

ఇంతలో ప్రక్కభాగంలోంచి మాటలు వినిపించాయి. అప్రయత్నంగా చెవులు ఆ మాటలను వినసాగాయి.

ఆనందం, భర్త మాట్లాడుకుంటు న్నారు. 'అదికాదు! అనూ, మనఇల్లుగలామెని అందరూ మదురమ్మగారనీ, ఆఫీసరుగారేమో, మధూ అని పిలుస్తారుకదా! ఇంతకి అసలు ఆవిడ పేరేమిటి!' అంటున్నాడు మూర్తి.

అందుకు 'ఆమె పూర్తిపేరు, 'మధురాం బిక' ఆవిడ నాన్నగారు మదురలో వుద్యోగం చేస్తుండగా, అక్కడే ఆమె పుట్టిందట. అందుకే ఆ పేరు పెట్టారు' అంది ఆనందం.

'హోహో! అలాగా అవునుకానీ, ఆనందూ, నువ్వు ఆవిడని ఏకవచనంతో పిలుస్తావు కదా! తప్పుకాదూ. ఎంత స్నేహమయితే మాత్రం, ఆమె వయస్సుకీ, ఆమెహోదాకి అన్నా నీవు గౌరవం ఇవ్వాలికదా!' అన్నాడు సన్నగా స్వరం తగ్గించి మూర్తి.

'ఆ, అలా అడగండి. అదా మీ సంశయం! ఆమె నాకంటే ఏమంత పెద్దదిగాదుకూడా, మహాఅయితే ఏ నాలుగయిదేళ్లు పెద్దది కావచ్చు అంతే. ఇక హోదాసంగతి అంటారా ఆమెకి అలాంటి పట్టింపులేమీ లేవండీ. తాను భాగ్యవంతురాలిననీ, ఆఫీసరుగారి భార్యననీ, ఇంచుకైనా ఆమెలో గర్వం కను పించదండి! పైగా భర్తగారు ఆఫీసులో ఆఫీసరయితే, భార్య ఇరుగుపొరుగులవాళ్లతో తనగొప్ప ఎందుకు చూపించాలి అని అంటుం దామె. అందుకే నేను ఆమెను ఎంతో ఆప్యాయంగా అక్కయ్య అని పిలుస్తాను. అలా పిలిస్తే ఆమె ఎంతో సంతోషిస్తుంది కూడా! ఆమెని చూస్తే ఏమిటో అవ్యాజమైన ప్రేమ నాలోపొంగి పొర్లు తుంది మా ఇద్దరి మధ్యా ఇంత కొద్ది కాలంలోనే, ఏమిటో ఇంతటి అనురాగ బంధం ఏర్పడింది...దైవలీల!' అని అంది ఆనందం.

నాకు ఆమె ముఖం కన్పించటం లేదు కానీ, ఆనందం మొఖంలో అప్పుడు ఎంతటి ప్రేమవాహిని పొంగి పొర్లిందో నేను వూహించగలను...అటువంటి నిర్మల స్నేహ మూర్తి ఆనందం. ఆమె మనస్సు అంత మంచిది. అంత చల్లనిది...

ఆనందం వాళ్ళు మా ఇంటికివచ్చి అప్పుడే రెండు నెలలు గిర్రున తిరిగిపోయినాయి.

ఆనందానికి తొమ్మిది నెలలు పూర్తిగా నిండినాయి...నిండుగా, బరువుగా నడిచే ఆనందాన్నిచూసి, ఎందుకో నా మనస్సు పరవశించేది. అదోరకమైన అనుభూతి పొందేదాన్ని!

ఒకనాడు తెల్లవారుఝామున, మూర్తి మా భాగంవైపుకి వచ్చి మా పడకగది కిటికీ వద్ద నిలబడి 'సార్! సార్' అని పిలిచేడు.

నాకు మెలకువవచ్చి వారితో 'ఏమండీ! ఎందుకో మూర్తి...అదే ఆనందం భర్త మిమ్మల్ని పిలుస్తున్నాడు.' అంటూ ఆయన్ని లేపాను.

ఆయన లేచివెళ్లి, మూర్తితో కాసేపు మాట్లాడివచ్చి నాతో, 'వూ, లేలే. ఇంకా ఏం పడుకుంటావు, నీ ఆనందానికి కొడుకో కూతురో పుట్టబోతున్నారు. పదపద. పాపం మూర్తి, స హా య ం రమ్మంటున్నాడు' అన్నారు.

నాకు ఎక్కడలేని కంగారు పుట్టింది. అమాంతం లేచివెళ్లి ఆనంద దగ్గిర వాలాను. నన్నుచూసి 'అక్కయ్యా! ఏమిటో బాధగా వుంది' అన్నది కళ్లనిండా నీళ్లు నింపుకుని ఆనందం. నేను 'ఏం ఫర్వాలేదమ్మా!' అని పైకి ధైర్యంచెప్పాను. కానీ, నా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

ఇంతలో మూర్తి టా క్సీ తీ సు కు ని వచ్చాడు, నేనూ ఆనందం వెనక సీట్లో కూర్చున్నాం, ముందు మూర్తి కూర్చున్నాడు. ఆస్పత్రికి అరగంటలో చేరుకున్నాం ...జరగవలసిన కార్యక్రమాలన్నీ జరిగినాయి. నేనూ,మూర్తీ బయట ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని, వినబోయే వార్తకై ఎదురు చూస్తూ కూర్చున్నాం...

తెల తెలవారుతూ వుండగా, సూర్యోదయంతోపాటు ఆనందానికి పుత్రికోదయం కూడా అయింది.

మా మ న స్సు లు కు దు ట ప డ్డా యి. గంపెడు సంతోషంతో ఇల్లుచేరుకుని, మా వారికి శుభవార్త అందించాను.

ఆ నాటినుండీ తల్లీ పిల్లా ఇల్లు చేరే వరకూ, రోజూ ఆనందానికి కావల్సినవన్నీ నేనే సమకూర్చేదాన్ని. మూర్తి ఎంతో బాధ పడుతూ, 'ఎందుకండీ మీకీ శ్రమ' అని అనేవాడు. కానీ, నాకు ఆమెకు సపర్యలు చేయటం శ్రమ అనిపించేది కాదు. ఏదో తెలియని ఆత్మీయతా, అనురాగం, నన్ను

# నువ్వే నాకు...

ఆలా చేయించింది. ఆనందం, ఎంతో సంతోషంతో మురిసిపోతూ బంగారపు బొమ్మ లాగావున్న ఆ చిన్నారి పసికందుని ఎత్తుకోమని నాకు అందించేది.

ఆ పసిగుడ్డుని పొత్తిళ్లలో పొదివి పట్టుకుని, నా హృదయానికి హత్తుకుని, ఎనలేని మధురానుభూతిని పొందేదాన్ని.

ఆనందంతల్లి యిదురోజుల తర్వాత వచ్చింది. కానీ, పాపం ఆవిడ వృద్ధురాలు. అందుకని, పురిటినీళ్లుపోసి, ఆ తర్వాత ఒక నెలో నెలా పదిహేనురోజులో వుండి వెళ్లిపోయింది.

ఆనందం పనిపాటలు చేసుకునేటప్పుడు, బాలింతరాలుకదా అని, నేను సాయం చేస్తానంటే, నన్ను వద్దనేది, చెయ్యనివ్వకుండా పైన 'అక్కా! నీకు అంతగా నేను అలసిపోతానని భయమయితే, నా పసిదాన్ని నీకు అప్పగిస్తా. దాన్నిచూసుకో!' అనేది చిన్నగా నవ్వుతూ.

అప్పటినుంచీ, ఆనందం పనిపాటలు చేసుకుంటూ పిల్ల ఏడుస్తుంటే, నా దగ్గర పడుకోబెట్టి వెళ్లేది. ఆనందం వంటపనీ ముగించుకుని భర్తని ఆఫీసుకిపంపి నా దగ్గిరకి వచ్చేలోపల నేను పాపకినీళ్లుపోసి,పౌడరు పూసి, బొట్టూ కాటుకపెట్టి, గౌను తొడిగి ఆడిస్తూ వుండేదాన్ని, ఆ తర్వాత ఆనందంవచ్చి పాలిచ్చి నిద్రబుచ్చేది.

ఈ విధంగా పాపాయి, దాదాపు నాదగ్గిరే ఎక్కువగా వుండేది. నాకూ కొంత కాలక్షేపంగా వుండేది. పాపాయికి చేసే సపర్యలు నాకు ఒక వింతను భూతిని కల్గించేవి... అందుకే ఆనందంకూడా పాపని నాదగ్గర కావాలనే ఎక్కువగా అట్టేపెట్టేది...

వారు దత్తాత్రేయుని భక్తులు. అందుకని పాపకి దత్తకుమారిఅని పేరుపెట్టారు అందరం ద త్తు అ ని పిలిచేవాళ్లం. ఈ విధంగా రోజులు, ప్రశాంతంగా, హాయిగా గడుస్తున్నాయి...

నా దగ్గిర దత్తు ఎంతగా అలవాటయిందంటే...నాకే ఆశ్చర్యమేస్తుంది ఆ సంఘటన గుర్తుకివస్తే! దత్తుకి పదినెలలు వచ్చాయి. ఒకసారి మేము అంటే ఆయనా నేనూ పనివుండి మా స్వంతవూరు వెళ్లి పదిహేను రోజులకి వచ్చాం. ఇంటి కొచ్చే సరికి దత్తుకి వారంరోజులనుంచీ జ్వరంగా వుందని ఆనందం చెప్పింది.

'నా గుండెలు దడ దడ లాడిపోయినాయి. వెంటనే దత్తుదగ్గిరకి వెళ్లిచూశాను. జ్వరం పేలిపోతున్నది. కళ్లు మూతవేసుకుని, అచేతనంగా పడివున్న దత్తునిచూసి కన్నతల్లి కంటే ఎక్కువగా తల్లడిల్లి పోయాను. బాధగా 'దత్తూ! దత్తూ! నేవచ్చానమ్మా, నన్నుచూడు తల్లీ!' అన్నాను పొర్లుకువచ్చే దు:ఖంతో నాగొంతుక పూడిపోయి, స్వరం జీరపోయింది...ఒక రెండు నిమిషాలాగి మళ్లీ పిలిచాను...

అంతే, వెంటనే మెల్లిగా కదిలింది దత్తు, మరో నిమిషానికి కళ్లు చిటుక్కున తెరచింది, నన్నుచూసి 'మా...మా...వూ' అని ఏడవసాగింది.

'నా బంగారు దత్తూ! ఏడవకమ్మా! రా, నా దగ్గిరకి రామ్మా!' అని చేతులు చాచాను. నీరసంతో ఒరిగిపోతూ, నా చేతుల్లోకి వాలింది. రెండు చేతుల్లోనూ పొదువ్వుకుని, నా హృదయానికి గట్టిగా అదుముకుని ముద్దు పెట్టుకున్నాను. ఒళ్లు కణ కణ లాడిపోతోంది. నాకు భ య ం తో ఒళ్ళంతా ఒణికిపోయింది. నా 'దత్తూ, దత్తూ' అని దత్తు బుగ్గలన్నీ ముద్దులతో ముంచెత్తాను.

రెండు రాత్రుళ్లు, నా ప్రక్కలోనే పడుకోబెట్టుకుని 'దత్తూ,' అని పల్కరిస్తూ ఆడిస్తూ, మందులు, పాలు అన్నీ పోసే దాన్ని. ఇలా మరో రెండురోజులు గడిచినాయి. నేనువచ్చిన అయిదురోజులకి అంత జ్వరమూ మటుమాయమయి పో యి ం ది. చక్కగాలేచి ఆడి పాడి తిరగసాగింది.

అదిచూసి అందరం నవ్వుకున్నాం, 'నీ మీద బెంగతోనే ఇలా జ్వరపడి పోయింది. చూడక్కా! నీదగ్గిర దీనికెంత చనువు ఏర్పడిపోయిందో!' ఆనందం మాటలకి నేను ఎంతో పొంగిపోయేను ...

ఆ తర్వాత, ఏ మి టీ అనుబంధం ... దత్తుకి, నాకూ ఎందుకీ సంబంధం ... అంతా వింతగావుంది! ఏనాటిదో ఈ అనురాగబంధం...అంతా దైవమాయకదా! అని అనుకునేదాన్ని. అంత ఇదిగా నా దగ్గిర అలవాటయిపోయింది దత్తు ... నా చిట్టితల్లి, చిన్నారిదత్తు.

కాలం గడిచిపోయింది, అతి త్వరగా.

దత్తుకి ఏడాదివెళ్ళింది ... బుడి బుడి నడకలతోనూ, చిట్టి చిట్టి మాటలతోనూ మా అందరి మనస్సులనూ సంతోషంలో ముంచెత్తేది, ముఖ్యంగా నన్ను ఎన్నో మధుర స్మృతులతో వోలలాడించేది. ఎన్నో ఎన్నో చెలలేని వింతాను భూతులను కల్గించేది నాకు...

కాలం ఒక్కరీతిగా గడువదని అందరికీ తెలుసు. అనంతమైన ప్రకృతికే వెలుగు నీడలు తప్పలేదు...మానవ జీవితాలకికూడా, కష్టసుఖాలు తప్పవుగదా!

వున్నట్టుండి ఒకనాటి సాయంకాలం ఆనందుకి కొద్దిగా తలనెప్పిగావుంది అంది. సాయంత్రందాకా బాగా తిరిగి పనిపాటలు చేసుకున్న ఆనందం, ఆ రాత్రికి కొద్దిగా ఇబ్బందికంగా, పడుకుంది. తెల్లవారుఝామునకి జ్వరంవచ్చింది, ఆ జ్వరం టైఫాయిడ్ క్రిందకిమారి, నెలరోజులకి తగ్గింది...

ఈ నెలరోజులూ, దత్తుకి పాలుపిళ్ళు పోసి చూస్తూ, ఆనందుకి నాపర్చరపర్యలు చేశాను. నామొరలు భగవంతుడు విని, ఆనందుకి జ్వరం తగ్గించాడుకదా! గడిచి గట్టెక్కాము అని సంతోషించేను. ఇక రెండు రోజులకి పత్యం పెడదామనుకుంటూ వుండగా, మళ్ళీ ఆనందుకి ఆ రోజు రాత్రి జ్వరం తిరగబెట్టింది. అది డబుల్ టైఫాయిడ్‌గా వచ్చిందని డాక్టరు అన్నాడు...

పదిహేను రోజులు తిరిగేసరికి అంతా సాంతమయిపోయింది. హఠాత్తుగా ఒకనాటి తెల్లవారు ఝామున టెంపరేచరు తగ్గిపోయింది. చలునలు క్రమ్మి, ఆనందం నాకు లేకుండా, కాదు కాదు... మూర్తిగారికి లేకుండా...ఊహూ కాదు...దత్తుకి, చిన్నారి దత్తుకి లేకుండా, ఎక్కడికో, దత్తుకి, ఇంకెవ్వరికీ కనిపించని, సుదూరతీరాలకు, ఏదో తెలియని లోకాలకు వెళ్ళిపోయింది


నమ్మలేని ఈ నిజాన్ని చూస్తూ, చూస్తూ ఎలా నమ్మకుండా వుండగలను. నా మనస్సు అంతా అయోమయిపోయింది. నాలోని ఆలోచనలన్నీ, దత్తుపై కేంద్రీకరింపబడి పోయినాయి. ఆ చిన్నారి మోము లోని అమాయికత చూసి, నా కళ్ళు చెమ్మగిల్లేని...కానీ ఏం చేయగలను? దత్తుకి నేనేమీ సహాయం చేయలేని, నిస్సహాయురాలిగా నిలబడి పోయాను.

యథావిధిగా బంధువులొచ్చారు. వోదా

నకిలీలను చూచి మోసపోవద్దు
యిప్పుడు కొత్త ఆకుపచ్చ డబ్బాలో వచ్చుచున్నది.
కండ్ల అందమునకు ఆరోగ్యమునకు



దర్బార్ కాజల్ (కాటుక)
(రిజిష్టర్డు)
తయారు చేయువారు: రాంబీర్ కంపెనీ, బొంబాయి - 4.
ఏజంట్లు: శ్రీ వెంకటేశ్వర ట్రేడ్ ఏజన్సీస్,
పండిపేట నాని వీధి, విజయవాడ-1. ఫోన్ నెం: 7182



### గ మ ని క

ఉత్తరాల శీర్షికకి రాసేవారు ఈ క్రింది నియమాలు పాటించాలని మనవి: 1. ఉత్తరాలు వీలయినంత చిన్నవిగా ఉండాలి 2. రాసేవారి పూర్తిపేరు, చిరునామా ఇవ్వాలి 3. ఇంగ్లీషు లిపిలో అక్షరాలు రాయరాదు 4. కాగితానికి ఒకవయిపునవే రాయాలి. 5. సిరాతోనే రాయాలి. —సం॥


## తెల్ల వెంట్రుక లుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా "కేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ఆయిల్ తెల్ల వెంట్రుకలనువల్లవిగామార్చి,అటుపైనవల్లని వెంట్రుకలేవచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధి పరచును, లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

Western India Co., (S.N.)
P.O. Katri Sarai (Gaya)

ఎంతోకాలంగా
సాహితీప్రియులు
ఎదురుచూస్తున్న

**శ్రీమతి యలమంచిలి ఝాన్సీలక్ష్మి**

రచనలు

| | | |
|---|---|---|
| మనుషులూ-మమతలూ | ఆంధ్రపత్రిక సీరియల్ | 6 00 |
| వెలుగునీడలు | " " | 6-00 |
| అనూరాధ | " " | 5-00 |
| రాగమయి | " " | 3-50 |
| మేఘమాల - పి.యస్.నారాయణ | ఆంధ్రపత్రిక సీరియల్ | 5-00 |
| జీవనవలయం - ఆంధ్రప్రభ సీరియల్ | సరస్వతీ బాబూరావ్ | 3 00 |

పై నవలలన్నీ ఒకేసారి పొందగోరితే VPPలో Rs. 25/-లకే పంపగలం ఏ ఒక్కటి విడిగాకోరినను పోస్టేజి ఉచితం. ఫోన్ 4005

**నవజ్యోతి పబ్లికేషన్స్**
కాళేశ్వరరావురోడ్. విజయవాడ-2


# నువ్వు నాకు...

ర్చారు. సముదాయించారు. అన్నీ అయినాయి... దత్తుని వెంటబెట్టుకుని ఆనందం తల్లి తమ వూరికి వెళ్ళి పోయింది. ఈ ఘోరమైన దుస్సంఘటన జరిగిన తర్వాత ఎన్నో రోజులకి గానీ, మొద్దుబారి పోయిన నా హృదయం తిరిగి చైతన్యంలోకి రాలేదు. ఆనందుని మర్చిపోదామని ఎన్నో విఫల ప్రయత్నాలు చేశాను. కానీ ... మ రు వ లే క పోయాను...ఎక్కడున్నా ఏమి చేస్తున్నా, నా ఆనందు ప్రతిబింబం నవ్వుతూ నా ముందు నిలబడేది...ఎలా మరిచిపోవాలో నాకు తోచక, నా పరిస్థితి అయోమయంగా వుండేది ... అలాంటి పరిస్థితిలోనే ఏదో సంఘటన జరిగింది.

ఇంట్లో వంటరిగా మూర్తిగారు వండుకుని తింటున్నారు ఏ బంధు ప్రముఖుని ఆదేశానుసారంగానో మూర్తిగారు తిరిగి రెండో వివాహం చేసుకున్నారు. ఆనందం చనిపోయిన ఆరునెల కల్లా, ఆమె స్థానాన్ని సువర్చల ఆక్రమించుకుంది.

ఎంత చిత్రం! ఏమిటీ ఘోరం, మూర్తిగారు అప్పుడే ఆనందుని మర్చిపోయారా! లేక, పరిస్థితుల ప్రాబల్యం వల్ల, జీవితగమనం సాగించటానికి తోడు కావాలిగదా! అందుకేనా భార్య...అందుకేనా ఈ అనుబంధం.' నాకు పరిపరివిధాల బాధాపూరితమయి పోయింది.

ఏమిటీ సృష్టి వైచిత్ర్యం! ఈ మాయ ప్రపంచంలో స్త్రీ అనే పాత్ర, ఎన్నివేషధారణలు చేసి, ఎన్ని రకాల జీవితాన్ని గడుపుతుంది...తల్లి, కూతురు, అత్త, వదిన, ఆడబిడ్డ, కోడలు, ఇంకా అనేక బంధుత్వపు పేర్లు ... అవన్నీ గాక సవతి తల్లిగా, ఇంకా ... ఎన్నిరకాలు, ఎన్నెన్ని భావానుబంధాలు...ఆహా! దేముడు లేడనే వారికి ఇవన్నీ దైవలీలలు అని అనిపించవు కాబోలు...కాకపోతే మరి ఈ నాటకాన్ని ఎవరు నడిపిస్తున్నారు...దేముడున్నాడు ... ముమ్మాటికీ వున్నాడు...వాడులేనిదే ఈ ప్రపంచమే లేదు...

అయినా, కూడా, ఏ వ్యక్తి అయినా, ఏ వస్తువు పోగొట్టుకున్నా జీవితంలో తిరిగి ఆ వస్తువును అదృష్టవశాన పొందవచ్చు ... కానీ, తల్లిని పోగొట్టుకున్న నిర్భాగ్యులకి మళ్ళీ ఆ వెలలేని అమూల్య వస్తువు లభ్యమవదు. అది మాత్రం తథ్యం ... అందుకేకదా! లోకంలో అన్నిటి కంటే విలువైనది తల్లి. అంటారు తల్లి ప్రేమకు సాటి ఏముందీజగత్తులో!'

మూర్తిగారికి ఆరునెలలకల్లా భార్య వచ్చింది...కానీ, 'దత్తుకి తల్లి ... దత్తుకి తల్లి ఏదీ? ఎక్కడి నుంచి వస్తుంది?... రాదు. అందుకే తల్లిప్రేమ ... అపురూ ... కానీ, మరి నాకూ పిల్లలులేని క్షోభ, నా కడుపుని తరిగిపోస్తోంది. దాన్నెవరు తీరుస్తారు? తల్లికి పిల్లలు లేకున్నా, పిల్లలకి తల్లి లేకున్నా ... ఒకటే బాధ ... ఊహూ, కానేకాదు...ఒకటి ఎలా అవుతుంది. నాకు పిల్లలు కల్గితే కల్గవచ్చు...కానీ, దత్తుకి, ఆనందు రాదుగా! అవును...రాదు...నిజమే!' అని అనుకుంటూ ఏమిటో పిచ్చి పిచ్చి ఆలోచనలు, అర్థం లేని ఆవేశంతో నా హృదయం బరువెక్కిపోయేది...

సువర్చల కాపురానికి వచ్చి, ఆరునెలలయింది. కానీ ఒక్కనాడైనా మాటా మంచీ లేదు. అసలు నేను ఇంట్లో వున్నానని గమనించేదికాదు. ఆనందుకి ఆమెకి 'హస్తిమశకాంతరం' అన్న తేడా వుంది. ఏమిటో ఆమె స్వభావం మరి?...సరే...కొన్ని రోజులకి అంటే రెండు నెలల క్రిందట, అత్తవారింటి నుండి దత్తుని తీసుకుని మూర్తిగారు వచ్చారు. అమ్మమ్మగారు పోషించటం ఆయనకు ఇష్టంలేక తీసుకుని వచ్చారట. ఇక అసలు సిసలయిన యుద్ధం అప్పటి నుండి ప్రారంభమయింది, సువర్చలకి దత్తుని చూస్తే గిట్టదు. ఆ చిన్నారి చిలిపి మోముని చూసినా ఆమె స్త్రీ హృదయం కదిలేదికాదు. ఎప్పుడూ కసరటం, తిట్టటం, కొట్టటం చేస్తోందిప్పుడు సువర్చల.

ఇలాంటి సవతి తల్లులుండబట్టే, సవతి తల్లి అనేపేరు అంత వికారంగా వినిపిస్తుంది. బహుశా ఎక్కడన్నా నూటికొక్కరు సహృదయులైన సవతి తల్లులున్నా...వారిని కూడా నమ్మడం చాలా కష్టం! అందుకే అని నాకనిపిస్తుంది.

ఈ విధంగా రోజులు గడుస్తున్నాయి... నా దగ్గిరకి కూడా దత్తుని రానీయకుండా కట్టుదిట్టాలు చేసింది సువర్చల. ఎందుకో, ఆమెకేమి లాభిస్తుందో, నాకు మాత్రం

తెలియదు. కానీ ఆమె మాత్రం దత్తుని నానా హింసలు పెట్టి చండశాసనం చెలి గిస్తోంది...

దత్తుని చూడకుండా వుండలేకా, దత్తు పడే బాధలు చూడలేకా, దత్తు యొక్క దీనాతిదీనమైన ఏడుపులు వినలేక, వారిని ఇల్లు ఖాళీచేసి వెళ్లిపొమ్మని చెప్పమని మా వారికి ఎన్నోసార్లు చెప్పాను. కానీ ఆయన అకారణంగా మూర్తిని ఎలా ఖాళీ చేయమని చెప్పను...పాపం, అతను చాలా మంచివాడు. నాకు చెప్పడానికి మనస్సు వప్పటం లేదని, ఆయన అనేవారు. నేను ఏమీ చేయలేక అలాగే బాధపడేదాన్ని...బా ధ ప డు తు నే వున్నాను...కానీ ఏం చేయగలను?...

ఈ విధంగా రెండు సంవత్సరాల వెనక్కి పరిగెత్తిన నా ఆలోచనలన్నిటికీ, ఒక్కసారి కళ్ళెంవేసి ముందుకి లాగి మనస్సుని స్థిర పరుచుకోవాలని ప్రయత్నించాను. గతంలోని ఆనందం జ్ఞాపకాలను, వర్తమానంలోని సువర్చల ప్రవర్తననూ, భవిష్యత్‌లోని దత్తు జీవితగమనాన్ని తలచుకుని, ఆలోచించుతూ, వూహిస్తూ...ఇంకా ఏమిటో చెప్పలేని ఆవేదన అనుభవిస్తూ బాధగా కళ్లు రెండూ గట్టిగా మూసుకున్నాను...

ఇంతలో పొద్దువాటారింది కాబోలు, ఎండ తీవ్రత తగ్గింది.

ఇందాకటినుండీ నాకు ఈ ఆలోచనా పరంపరలో దత్తు ఏడుపు సరిగ్గా నా మన స్సుకి నాటుకోలేదు. కానీ, దత్తు ఏడవటం ఆపలేదు. ఇంకా ఏడుస్తూనే వుంది. మధ్య మధ్య ఆయాసం వచ్చి ఆగి ఆగి, వెక్కి వెక్కి ఏడుస్తోంది.

ఆ ఏడుపు వింటూంటె నా మనస్సు ఆర్ద్రమైపోతోంది. సాయంత్రం అయిదు గంటలయింది.

మూర్తిగారు వచ్చిన సందడి వినబడింది. 'ఎందుకు దత్తు ఏడుస్తోంది?' అన్నాడు సువర్చల నుద్దేశించి.

వెంటనే తారస్థాయిలో గొంతుని పెంచి, 'నిన్నటినుంచి జ్వరంగా వుంది కదా! బయ టికి పోవద్దు, ఇంట్లో కూచోమని కోప్ప డ్డాను...అంతే, అప్పట్నించీ ఏడుస్తూ కూచుంది.' అంది సువర్చల. దత్తు మీద ఆమెకున్న కసి అంతా ఆమె గొంతులోనే ప్రతిధ్వనించింది.

అది విని, దత్తుని కాసేపు సముదా యించి, ఆడించి మళ్లీ ఎక్కడికో వెళ్లి నట్లున్నాడు మూర్తి. తండ్రి వెళ్లగానే మళ్లీ ఏడుపు ప్రారంభించింది దత్తు.

'అమ్మ...కావాలి...కావాలి!' అని ఏడు స్తోంది.

దాంతో సువర్చల అమాంతం వచ్చి, 'ఏమిటే అమ్మ కావాలి? కావలిస్తే, పో మీ అమ్మ దగ్గిరకే పో!' అని గద్దించి తిట్టి, ఇంకా పైన ఆ చిన్నారి లేత వీపుపైన, చెళ్లు చెళ్లున నాల్గు దెబ్బలేసింది. కఠినంగా సువర్చల కొట్టిన దెబ్బలకి తాళలేక, దత్తు ఎలుగెత్తి ఏడ్వటం మొదలెట్టింది.

ఆ మాటలు విన్న నా హృదయం తరుక్కుపోయింది. దత్తు వీపు మీద పడ్డ దెబ్బల చప్పుడు నాకు కూడా వినిపించింది. నా గుండెల్లో సమ్మెటలుపెట్టి కొట్టి నట్లుగా బాధతో మెలికలు తిరిగిపోయాను. నాకు ఎక్కడలేని దుఃఖం ముంచుకొచ్చింది. ఒక్కసారిగా భోరున ఏడ్చేసాను. అమాంతం దత్తుని తెచ్చుకుని నా హృదయానికి హత్తు కుని, దత్తుని వూరడించాలని, ఎంతో ఆతురతపడ్డాను...కానీ సువర్చల జ్ఞాపకానికి వచ్చి, ఆమెచేత అవమానం పొందవలసి వస్తుందని, ముందుకి అడుగు వేయలేక పోయాను. అంత దుఃఖాన్ని దిగమింగుకుని, నాలో నేనే కుళ్లి కుళ్లి ఏడుస్తూ అలాగే పడుకుని నిద్రపోయాను...

ఆయన రాత్రి అయినాక, ఎప్పుడు వచ్చారో నాకు తెలియదు. భోజనాలు ఇద్దరం చేయ లేదు. ఆయనా పడుకుని నిద్రపోతున్నారు. నిద్రపోతున్న నన్ను లేపటం ఇష్టంలేక అలా ఆయనా పడుకుని వుంటారు. 'అయ్యో పాపం! ఇలా మొద్దు నిద్రపోయానేమిటి...' అని అనుకుంటూ ఏడు గంటలప్రాంతాల పడుకున్న నాకు మెలకువ వచ్చి చూసేసరికి, టైము పదిన్నర దాటుతోంది.

ఇంతలో...

మా గది కిటికీ దగ్గరున్న పూల కుండీల దగ్గర ఏదో చప్పుడయింది. ఏమిటో చూద్దామని, బ్యాటరీ చేతపుచ్చు కుని, లేచివెళ్లి చూ శా ను. అంతే! ... దిగ్భ్రాంతురాలి నయ్యాను. నేను చూసేది నిజమా! కాదా! అని క్షణంసేపు నమ్మలేక పోయాను. వెంటనే తెప్పరిల్లి మరి కొంచెం దగ్గిరకి వెళ్లిచూశాను.

ఒక పూలచెట్టుక్రింద పడుకుని వుంది దత్తు. మధ్య మధ్య నిద్రలో 'అమ్మా, అమ్మా!' అని కలవరిస్తోంది. పగలంతా ఏడిచి ఏడిచివున్న దత్తుకి ఇంకా వెక్కిళ్ళు వస్తూనే వున్నాయి. మాటి మాటికీ నాలు కతో పెదిమలు తడుపుకుంటోంది.

ఆ దృశ్యంచూసి నా మనస్సు నీరయి పోయింది. నాకు విపరీతమైన ఏడుపు పొర్లు

(52 వ పేజీ చూడండి)


## మూత్రము తరచుగా విసర్జిస్తున్నారా?

ఈ వ్యాధిచే బాధపడువారు అధిక ఆకలి, దాహము పొందుదురు. శరీరమంతాపొట్లుగా నుండును. శారీ రక మానసిక బలహీనం పొంతుతూ, దినదినమునకు తూకం తగ్గుతూ వుండెదరు. దురదలు, చర్మవ్యాధులు, మందమైన లివరు, బలహీనమైన మూత్ర పిండములు, సరిగా పనిచేయని మూత్ర కోశములతో బాధపడు చుందురు. ఈ వ్యాధిని యిలాగే నిర్లక్ష్యం చేసినచో కీళ్ల నొప్పులు చూపు మాంద్యము, మైకము, అతి మూత్రము, రాచపుండ్లు, శారీరక మానసిక శక్తిలోపము, అలసట మొదలైన వ్యాధులు కలుగగలవు.

"యూరిటోన్ బిళ్ళలు" ప్రాచీన కాలమునుండి ప్రఖ్యాతి చెందిన యూనాని వైద్య విధానములో అపూర్వమైన వనమూలికలు, ఔషధులతోను, కషాయములతోను, శాస్త్రీయముగా తయారైన బిళ్లలు— ఈ వ్యాధిని నిర్మూలించగలవు.

"యూరిటోన్ బిళ్లలు" వేనకువేలు ఉపయోగించి, బాగుపడి, మరణ గహ్వరమునుండి రక్షింపబడి నారు. ఈ మందు వాడడం ప్రారంభించిన కొద్ది దినములకే తరచు మూత్రవిసర్జన ఆగిపోయి, సగభాగము జబ్బు నయమైనట్లే అనిపించును.

"యూరిటోన్" సాదుపైనది. నిరపాయమైనది. సులభంగా తీసికోవచ్చును. ప్రత్యేక ఆహార నియమాలు లేవు. సామాన్య ఆరోగ్యము కలవారుకూడా ఈ మందులో శక్తినిచ్చే గుణము గలదు. గాన, వాడ వచ్చును. వివరముల క్యాటలాగుకు వ్రాయండి. ఉచితంగా పంపెదము.

ధర: 40 బిళ్లలుగల సిసా రు. 10/— మాత్రమే. ప్యాకింగు అండ్ పోస్టేజి రు. 2అదనం ఒకేదఫా 2 లేక అంతకు ఎక్కువ సీసాలకు ఆర్డరు పంపువారికి పోస్టేజి ఉచితం.

**BARRYS REMEDIES LABORATORIES, (A.P.M.)**
**G. P. O. Box No. 874, CALCUTTA.**

కుని వచ్చింది. ఇక ఆగలేకపోయాను. 'నా దత్తు ... నా బంగారుదత్తు, ఇంతదీనంగా ఇక్కడ పడుకున్నావా? నా బంగారు తల్లీ! నా వరహాలదత్తు, నా మొహిరీల దత్తు!' అంటూ పొంగివచ్చే ప్రేమవాహినికి అడ్డు కట్ట వేయలేకపోయాను. దత్తుని ఎత్తుకుని భుజంపైన పడుకోబెట్టుకుని, కాసేపటికి, తనివితీరా హృదయానికి హత్తుకుని అలా వుండిపోయాను.

ఈ హఠాత్ సంఘటనకి తెలివివచ్చి, నిద్రమంచిలేచి కళ్ళుతెరచి, నన్ను చూసిన దత్తు 'అమ్మా, అమ్మా!' అంటూ నన్ను మరింతగా హత్తుకుని పోయింది. నా మెడ చుట్టూ చేతులువేసి, నన్ను పెనవేసుకుంది.

రెండేళ్ల దత్తుకి వూహలు తెలుస్తున్నాయిగదా! మీ అమ్మదగ్గరకి పో! అని సువర్చల కసిరిందికదా! అందుకే కాబోలు...నా కోసం మా భాగంవేపుకివచ్చి, తలుపులు వేసి వుండడంవల్ల ఏడిచి ఏడిచి సొమ్మసిల్లి పూలచెట్లల్లో పడుకుని నిద్రపోయింది. అయ్యో! కన్నతల్లిగనుక వుంటే, ఈ చంటి దానికీగతి పట్టేదా! కన్నతల్లి అయితే, ఇంత సేపు పిల్ల కనిపించకపోతే వూరుకో గలదా! హు, సవతితల్లి అన్నపేరుని సార్థకపరుచుకుంది...సువర్చల, ఎంత కఠినాత్మురాలు!...

పోనీ, ఇంకనుంచీ, ఏమైనాసరే ఎవ్వరేమన్నాసరే, మమ్మల్ని ఎవ్వరూ విడదీయులేరు. తల్లిలేని దత్తుకి నేనే తల్లిని. పిల్లలులేని నాకు ఈ దత్తే, నా బిడ్డ ... అంతే, ముమ్మాటికీ అంతే, ఇక ఒక్క క్షణమన్నా దత్తుని విడిచి నేనుండలేను' అని నాలో నేనే గట్టి నిర్ణయానికి వచ్చేశాను.

ఇంతలో మావారుకూడా నిద్ర మెలకువ వచ్చింది కాబోలు లేచివచ్చి, మాకు చేరువలోనే నిలబడి, సంతోష ఆశ్చర్యములను మేళవిస్తూ మమ్మల్ని చూస్తూ నిలబడ్డారు. మరి కాసేపటికి మూర్తి, సువర్చల లాంతరు పుచ్చుకుని వస్తున్నారు 'ఎక్కడ వుందో, ఎటుపోయిందో, ఏ రోడ్డు మీదకు పోయిందో, ఈ రాత్రివేళ, ఏ బండి క్రిందన్నా పడుతుందేమో శని, వెదవ పీడ అయిపోయింది!'అనిఅంటోందిసువర్చలవిసుగ్గా.

'వత్సలా! ఏమన్నావ్?' అని గట్టిగా ఒక్క కేకపెట్టేడు మూర్తి. 'నీ కడుపులో వున్న కసివంతా కలబోసి, నా బంగారు తల్లిని మాయం చేశావు...ఇంకా, ఇలాంటి

# నువ్వు నాకు...

(15వ పేజీ తరువాయి)

కారు కూతలు కూయకు. జాగ్రత్త! ఫో, అవతలికి. నా తల్లిని వెతికి తీసుకుని వచ్చే వరకూ, నేను ఈ గడప తొక్కను ... అసలు నీవు ఆడదానివా? రాక్షసీ!' అని తిట్టి కోపంతో రెండంగల్లో వాకిట్లోకివెళ్ళి పోతున్నాడు మూర్తి. ఇదంతా వింటున్న మావారు, చకచక వాకిట్లోకి వెళ్ళి మూర్తిని గట్టిగా, కౌగలించుకుని 'మూర్తీ! బాధపడకు. నీబిడ్డ ఎక్కడికీ పోలేదు, ఏమీ అయిపోలేదు, రావల్సిన చోటికే వచ్చింది. చేరవలసిన నీడనే చేరింది. అదిగో, అటు చూడు పరస్పరాను రాగాలతో ఒకరినొకరు పెనవేసుకునిపోయిన, ఆ తల్లిలేని పసికందుని బిడ్డలులేని అమాయకురాలునీ చూడు...ఒకరినొకరు బాహువుల్లో ఇముడ్చుకుని, ఎటువంటి మధురానుభూతిని పొందుతున్నారో చూడు, మూర్తీ! ...వారిద్దరినీ...ఆ అమాయకపు జీవుల్ని, మనం వేరు చేయకూడదు...ఇది నా కోరిక. కాదనకుండా తీరుస్తావు కదూ!...మూర్తీ!' అన్నారు ఆయన ప్రాధేయపూర్వకంగా మూర్తిని చూస్తూ.

ఇదంతా చూస్తున్న మూర్తికి అంతా అగమ్యగోచరమైపోయి, అయిదు నిమిషాలకి తేరుకుని, సంతోషంతో వుక్కిరి బిక్కిరి అయిపోయాడు. 'సార్ ! సార్ !... ఏమిటి మీరంటూన్నది...నా దత్తుని...నా చిట్టి తల్లిని మీరు, మీరు ... పెంచుకుంటారా ? దానికి తల్లిలేని కొరతని తీరుస్తారా? మహా బాగ్యం...నాకు అంతకంటే ఇంకేం కావాలి! నేను ఎన్నడూ కాదనను, నేను ఎంతగా కాపాడుకోవాలనుకున్నా...ఆ...ఆదే ఆ సవతి తల్లి ప్రేమనుండి ఎలాగూ తప్పించలేను... కనుక, నా చిట్టితల్లి భవిష్యత్‌కి బంగారు పునాది ఇదే ! పసితనంలోనే అమ్మని పోగొట్టుకున్న నిర్భాగ్యురాలనుకున్నాను. కానీ, అది నిజం కాదు. అది చాలా గొప్ప అదృష్టవంతురాలు. మీలాంటి ఉదారవంతుల ఇంట పెరగటం, నిజంగా దాని పూర్వజన్మ సుకృతం. అంతకంటే, నేనింకేమీ చెప్పలేను ...మధురమ్మగారి అలనా పాలనలోనూ, కనుసన్నలలోనూ, క్రమశిక్షణలోనూ పెరిగి పెద్ద అయే అదృష్టం, ఆమె ఒడిలో తల దాచుకునే భాగ్యం కలగటం, నా దత్తు యొక్క పుణ్యమే!...తప్పకుండా మీరు తీసుకోండి...మీ దగ్గర దత్తుని వుంచితే నాకు నిశ్చింతగా వుంటుంది...వుంటాను. మీకూ, ఆమెకీ నా నమస్కారములు. నా—మన దత్తుకి, ముద్దులు, ఆశీస్సులు ... ఏదీ, దత్తూ! ఒక్క ముద్దు ఇవ్వమ్మా' అంటూ నా చేతుల్లో వున్న దత్తు బుగ్గల్ని పునీకి ఒక్కసారి ముద్దు పెట్టుకుని, చేతుల్లోకి తీసుకుని, ఒక్కసారి హృదయానికి హత్తుకుని, మళ్ళీ నాకు అందించి, వెనుదిరిగి వెళ్ళిపోయాడు మూర్తి, దత్తుని కన్నతండ్రి!

ఈ లోపల దత్తు, తన తండ్రిని చూసి తీసికెళ్లటానికి వచ్చేడేమోనని భయంతో వణికిపోయింది. మూర్తి వెళ్ళిపోగానే 'అమ్మయ్య' అనుకున్నట్టుగా 'అమ్మా ! అమ్మా!' అంటూ నా భుజంపై వాలిపోయి, నన్ను కరుచుకునిపోయింది.

దత్తుని మరింతగా కౌగలించుకుని, ఆపాల బుగ్గల్ని నా ముద్దులతో తడిపేశాను... దత్తు కేరింతలుకొడుతూ, నన్ను చూసి నవ్వసాగింది. మధ్య మధ్య 'అమ్మ' అంటూ.

దత్తుని ముద్దులతో ముంచెత్తుతూ, "ఏమమ్మా ! ఏం కావాలీ ? అమ్మ, అమ్మ అంటూవెందుకు?' అన్నాను అమితానందంతో మురిసిపోతూ.

వెంటనే ఎవరోఅనమన్నట్టుగా 'అమ్మా ! వూ...వువ్వు, ఆకు కా ఆ లమ్మా!' అంది చిన్ననోరుని మెలికలు తిప్పుతూ వచ్చీరాని బుడి బుడి మాటలతో.

ఆమాట వినేసరికి నామనస్సులో ఏమిటో తెలియని తీయని తలపులు సముద్రపు అలల వలే ఒకదానివెనుక వకటి పొర్లుకు రాసాగాయి. నా గుండెల్లో కోటికోయిలలు ఒకేసారి మధుమోహనరాగాన్ని గానంచేశాయి. నాలోని స్త్రీ మూర్తి మాతృస్థానం లభించినందుకు పరవశించిపోయింది. పెల్లుబికిన ప్రేమవాహిని వెల్లువలై విరియగా, పరిమళాలు వెదజల్లే సన్నజాజుల పందిరిక్రింద, చల్లని జాబిల్లిమామ కాంతిలో, ఒళ్లు తెలియని ఆనందపారవశ్యంలో 'అవునమ్మా! నాదత్తు, నీవు నాకు కావలమ్మా! నీవూ నాకూ కావలమ్మా!' అని ఆలేత గులాబీ మొగ్గల్లాంటి ఆ బుగ్గల్ని తనివి దీరా ముద్దు పెట్టుకున్నాను. ●